రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)

అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును

పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు

చల్లా శ్రీనివాసరావు చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 36 | శుక్రవారం 28 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 36 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 FRIDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

**స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్ కు జర్మన్ భాషలో శిక్షణ**

**ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు**

**బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు**



అమరావతి: రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్‌బీ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహాన్ మాట్లా డుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఏపీఎస్-ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

అమరావతి: అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి.పురపాలక శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి.డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వవద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తీసుకోవాలి. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి.

# కుమారధార తీర్థ ముక్కోటిపై అదనపు ఈవో సమీక్ష



తిరుమల( ఫిబ్రవరి 27)::

మార్చి 14వ తేదిన తిరుమలలో జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటి పై టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి గురు వారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారధార తీర్థ ముక్కోటికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 14వ తేది ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే భక్తులను కుమారధార తీర్థానికి అనుమతిస్తామ న్నారు. అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించమని తెలిపారు. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచాలని, అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవి నాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంజినీంగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన షెడ్లు, మార్గమధ్యలో నిచ్చెనలు, తాగునీటి కొళా యిలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబా టులో ఉండేందుకు వీలుగా అంబులెన్స్‌లు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది తోపాటు అవసరమైన మందులను అందుబా టులో ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ రాజేంద్ర, ట్రాన్స్ పోర్ట్ జీఎం శ్రీ శేషారెడ్డి, వీజీవోలు శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ



అమరావతి : బీసీ బిడ్డల చదువుపై సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మహాత్మా బాపూజీ గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. నాణ్యమైన విద్య అందిచడమే కాకుండా ఆహార, వసతి భద్రత కల్పించేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. వెనుకబడిన తరగతులను అన్ని రంగాలతో పాటు విద్యలోనూ ముందుకు తీసుకురావాలన్న లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు శ్రీకారం చుట్టారు. పేదరికంతో బీసీ బిడ్డలు విద్యకు దూరం కాకుడదన్న సదుద్దేశంతో ఎన్టీఆర్ హాస్టళ్లను, గురుకులాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీ విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 108 ఎంజేపీ స్కూళ్లు ఉండగా, వాటిలో 106 టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయి. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి టీడీపీ ప్రభుత్వాలు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కేవలం గురుకులాల స్థాపనతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, భోజన, వసతితో పాటు నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకుంది. విద్యార్థులకు భద్రతకు భరోసా కల్పించేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గురుకులాల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయిస్తోంది. పరిశుభ్రమైన తాగునీటిని అందించడానికి ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. దీంట్లో భాగంగా ఇప్పటికే పలు గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో స్టడీ అవర్లు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తోంది. తొలి విడతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25 గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశారు. త్వరలో మిగిలిన పాఠశాలల్లోనూ ల్యాబ్ లు ఏర్పాటు చేయబో తున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ విద్యార్థులకు వెచ్చించే ..ప్రతి రూపాయి సద్వినియోగం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ చేయిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో గురుకుల కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ చేస్తున్నారు. గురుకులా నిర్వహణపై ప్రతి ఎంజేపీ స్కూల్ నుంచి ఏ రోజుకారోజు వాట్సాప్ ద్వారా ఫొటోలు తెప్పించుకుంటున్నారు. ఫొటోలు పరిశీలిస్తూ.. నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే సరిదిద్దేలా సూచనలు చేస్తున్నారు. నిరంతరం పకడ్బందీ పర్యవేక్షణతో ఎంజేపీ స్కూళ్ల నిర్వహణపై ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.

3వ పేజీలో

# ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం : సీఎం చంద్రబాబు

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన సీఎం, మంత్రి నారా లోకేష్**



ఉండవల్లి : ప్రజాస్వామ్య దేశంలో ఓటే అతిపెద్ద ఆయుధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభిప్రాయాన్ని తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య %-% సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ బూత్‌లో మంత్రి నారా లోకేష్‌తో కలిసి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ...ఓటు వేయడం అందరి బాధ్యత అని, దాన్ని హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, దేశ ప్రతిష్టకు ఓటు బలంగా పని చేస్తుందని అన్నారు.

# ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్

న్యూఢిల్లీ : మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యము నా, సరస్వతి మాతలు క్షమిం చాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విష యంలో లోపా లున్నా, భక్తులెవరైనా అసౌకర్యా నికి గురైనా మన్నిం చాలని కోరారు.మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగి సింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు.భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు.అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు

## జిల్లాలోని పలు మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్






రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 27: గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు బాపట్ల జిల్లాలోని 12 మండలాలలో గురువారం జరిగా



యి. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రేపల్లె, బాపట్ల మండలాలలో విస్తృతంగా పర్యటించారు. రేపల్లె పట్టణం ప్రకాశం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఒకే ప్రాంతంలో 404, 405, 406, 407, 407ఎ ఐదు పోలింగ్ కేంద్రాలు, అక్కడే 3,340 మంది ఓటర్లు ఒకే పాఠశాల పరిధిలో ఉండడంతో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలోనికి వెళ్లి పోలింగ్ సరళిని ఆయన నిశితంగా పరిశీలించారు. పోలింగ్ విధానం, పోలింగ్ శాతంపై పిఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వేచ్ఛగా ఓటు వేయడానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ నేరుగా ఓటర్లతోనూ ఆయన మాట్లాడారు. క్యూలో నిల్చొని ఒక్కొక్కరు ఓటు వేయడానికి కొంత సమయం పడుతుందని ఓటర్లు ఆయన దృష్టికి తెచ్చారు. పోలింగ్ ప్రక్రియ వేగంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సెక్టార్, రూట్ ఆఫీసర్లకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు. శాసనమండలి ఎన్నికలలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగలేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. బాపట్ల పట్టణం మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని 413, 414, 413-ఏ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. 413 పోలింగ్ కేంద్రం పరిధిలో 546 మంది ఓటర్లు ఉండగా, మధ్యాహ్నం 1:45 గంటలకు 300 ఓట్లు పోలయ్యాయని సంబంధిత పిఓ కలెక్టర్ కు వివరించారు. బాపట్ల పట్టణంలో పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. పట్టభద్రుల ఓట్లు అధికంగా ఉన్న రేపల్లె, బాపట్ల మండలాలలో పరిశీలించామన్నారు. ఓటర్లకు సమస్యలు రాకుండా



చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు సుడిగాలి పర్యటన నిర్వహించి సందర్శించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి






రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 27: పట్టభద్రులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నికలు గురువారం బాపట్ల జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె నియోజకవర్గాలలో జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ సుడిగాలి పర్యటన చేస్తూ పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. క్యూలైనులు, ఎన్నికల తీరును, భద్రత చర్యలను పర్యవేక్షించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఓటర్లు ఇబ్బందిపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రంలోకి పంపాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు, నిషేధిత వస్తువులు అనుమతించవద్దని విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించి పలు భద్రతాపరమైన సూచనలు చేసినారు. బాపట్ల పట్టణం, కర్లపాలెం, రేపల్లె పట్టణం, వేమూరు, అడవుల దీవి, వేమూరు లతో పాటు ఇతర పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సందర్శించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ శాసనమండలి ఎన్నిక లకు జిల్లాలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజ కవర్గాలలోని 15 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 9 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అవి కర్లపాలెం, రేపల్లె, చుండూరు లలో ఉన్నాయన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా 6 రూట్ మొబైల్ పార్టీలను, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంటే ప్రత్యేక బృందాలు




పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాయన్నారు. జిల్లాలో మొత్తం 270 మంది పోలీసులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరిలో ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు, ఏడుగురు సీఐలు, 13 మంది ఎస్సైలు ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా ఉండరాదన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించిన, అవాంఛనీయ ఘటనలు సృష్టించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పట్టభద్రులు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, సంబంధిత పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ గడువు పొడిగింపు

రాయల్ జర్నలిజం(విజయవాడ) పిబ్రవరి 27: రాష్ట్ర జర్నలిస్టుల అక్రిడేషన్ గడువుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో మూడు నెలలపాటు పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి శుక్రవారం (28/02/2025)తో ముగియనుంది. దీంతో మే నెల 31 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జర్నలిస్టుల అక్రిడిటేషన్‌పై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోబోతోందని, అలాగే ఇళ్ల స్థలాలపై చర్చిస్తామని గతంలోనే రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అయితే గత ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డుల విషయంలోనూ నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అయినా అర్హులందరికీ అవకాశం ఇస్తుందని జర్నలిస్టులు ఆశించారు. కానీ పాత కార్డుల గడువునే పెంచడంతో కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల్లో ప్రభుత్వ ప్రకటన నిరాశనింపిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల తర్వాతైనా అర్హులందరికీ కార్డులు జారీ చేయాలని కోరుతున్నారు.





GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF INFORMATION AND PUBLIC RELATIONS::VIJAYAWADA

Memo No. 005222/MR/2024 Dated:27.02.2025

Sub:- I&PR Dept.,- Media Relations Section- Extension of Validity of accreditations for another period of 3 months from 01.03.2025 to 31.05.2025 - Instructions- Issued- Reg.

Ref:- 1) Letter No.005222/MR/2024 dt:24.12.2024 addressed to the Government.
2) Letter No.005222/MR/2024 dt:30.12.2024 addressed to the Government.
3) Letter No.005222/MR/2024 dt:25.02.2025 addressed to the Government.

It is to inform that, Official Committee has prepared the new accreditation rules, 2025 with the guidance and consultation the Hon'ble Minister for Information and Public Relations & Housing and the final draft has been submitted to the Government for the perusal and issuing the new Guide lines for accreditation for journalists.

In the process of issuance of the new Accreditation Rules 2025 the proposals are in active consideration and the final orders are awaited from Government. Meanwhile the accreditations have been extended for a period of two months i.e., from 01.01.2025 to 28.02.2025 vide ref. 2nd cited. In view of the above circumstances, in the reference 3rd cited, Government have been requested to extend validity of the accreditation cards for further period of three months i.e., from 01.03.2025 to 31.05.2025 to avoid inconvenience to the working Journalists.

Therefore, all the DIPROs are instructed to take necessary action for extending existing accreditation cards validity for another period of 3 months temporarily i.e., from 01.03.2025 to 31.05.2025 or till the issue of new accreditation cards whichever is earlier to the existing accredited Journalists who are presently working, after obtaining the list from the concerned Heads of Organizations. In this connection a press note have to be issued accordingly by all concerned officer.

# ఎమ్మెల్సీ ఎన్నికల శిబిరాలను సందర్శించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ (రాయల్ జర్నలిజం )ఫిబ్రవరి 27 : కాకినాడ సిటీ నియోజకవర్గ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఈ రోజు జరుగుతున్న ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం ఎన్డీఏ శ్రేణులతో సమన్వయంతో, సమిష్టిగా ముందుకెళుతూ ఉదయం నుండే ఎన్నికల జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను ఎన్డీఏ శ్రేణులతో కలిసి సందర్శించి, పోలింగ్ శాతాన్ని పరిశీలించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు, అలానే అధిక శాతం ఓటింగ్ జరిగేలా పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుని శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఎన్డీఏ శ్రేణులకు సూచనలు, సలహాలు ఇచ్చారు.. . ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, డివిజన్, స్థాయి నాయకులు కూటమి కార్యకర్తలు, పట్టబద్రులు పాల్గొన్నారు....

# కాకుమానులో 68 శాతం పోలింగ్



రాయల్ జర్నలిజం (కాకుమాను) ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నిక గురువారం జరుగుగా పోలింగ్ అయ్యే సమయానికి 68% పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోలింగ్ కేంద్రాన్ని డిఎస్పి భాను ఉదయ, తహసిల్దార్ బి వెంకట స్వామి పోలీస్ బృందం పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరగాలని స్థానిక సీఐ, ఎస్సైలను ఆదేశించారు.

# ఆర్.అండ్.బి అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తపరచిన జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 27: గుంతల రహిత రహదారుల నిర్మాణంలో అధికారుల పనితీరు మారాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. రేపల్లె-నిజాంపట్నం, చెరుకుపల్లి-నిజాంపట్నం, పిట్టలవానిపాలెం, నగరం మండలాలలో రహదారుల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. మరమ్మతు పనులు




సక్రమంగా జరగకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆయా రహదారులను కలెక్టర్ పరిశీలించారు. గుంతలు రహిత కార్యక్రమం కింద పనులు మంజూరై మూడు నెలలు గడిచిందన్నారు. నేటికి కొన్ని ప్రాంతాలలో పనులు ప్రారంభించక పోవడం ఏమిటని ఆర్.అండ్.బి అధికారులను ఆయన ప్రశ్నించారు. రహదారులపై గోతులు పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులకు పట్టడం లేదా అని నిలదీశారు. ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి గుంతల రహిత కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం పనులలో పురోగతి కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పివిపాలెం మండలంలోని 13 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి అధికారులు చేపట్టిన మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. రహదారిపై నడుచుకుని వెళ్తూ స్థానికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. మరమ్మతు పనులు ఎప్పుడు జరిగాయి, ఎలా జరుగుతున్నాయి, ప్రజలకు ఉపయోగంగా ఉందా, అంటూ అరా తీశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సూచించినప్పటికీ పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోకపోవడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఆర్.అండ్.బి ఈ.ఈ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# భారత రాజ్యాంగా ని అందరికీ అందిద్దాం..అందరి చేత చదివిద్దాం



ఏలూరు జిల్లా రాయల్ జర్నలిజం.భారత రాజ్యాంగ విలువల్ని, న్యాయాన్ని, హక్కులని అవకాశాల నిదైన రాజ్యాంగాన్ని అందరికీ అందిద్దాం,అందరి చేత చదివిద్దామనే సదుద్దేశంతో బహుజన లౌకికవాద సంఘాల లీడర్, సంఘం ఎఫెక్స్ బాడీ చీఫ్ కో-ఆర్డినేటర్, ఎస్టి ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు డా:దేవరకొండ వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు,ప్రైవేట్ సంస్థల సంఘ ప్రతినిధులు, నాయకులకు,పౌరులు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో తన శ్రమని తెలుసుకునే విధంగా దేశ ప్రజలందరి ఉమ్మడి పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగ పుస్తక పఠనం చేయాలన్నారు. స్పృహ లేని ఉద్యోగస్తులు, స్ఫూర్తి లేని రాజకీయ నాయకులు, సంఘటితం కానీ సంస్కర్తలు భారత రాజ్యాంగ విలువలను మరింతగా తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు గురువారం దేవరకొండ వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి విద్యార్థి మరియు ప్రతి విద్యావంతుల ఇంట మన దేశ జాతీయ గ్రంథం. భారత రాజ్యాంగం ఉండాలని పదిమందికి అందించాలని రాజ్యాంగ పుస్తకాన్ని సీనియర్ సిటిజన్ అలగా జయరాజు చేతుల మీదుగా గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్షులు సొంగ. మధుసూదన్ రావు,సహాయ కార్యదర్శి యర్రా.జయదాస్ కి అందించారు.

# పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి రామానాయుడు



పాలకొల్లు: రాయల్ జర్నలిజంఫిబ్రవరి 27: పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట జలవనరులు శాఖ డాక్టరు మంత్రి రామానాయుడు .పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో రాష్ట జల వనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగు గురువారం జరిగింది.



ఈ సందర్భంగా స్థానిక ఎంఎంకెఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల పోలింగు కేంద్రంలో 429 బూత్ లో మంత్రి రామానాయుడు ఓటు వేశారు. అనంతరం ఆయన నియోజకవర్గంలోని అన్ని పోలింగు కేంద్రాలను సందర్శించి ఓటింగు సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ప్రథమ ప్రాధాన్యత ఓటుతో మంచి మెజార్టీతో విజయం సాధిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్, నరేంద్రమోడీల మేలు కలయికను పట్టభద్రులు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నట్లుగా ఓటింగు సరళి వెల్లడవుతుందన్నారు.జగన్ ఐదేళ్ల పాలన లో 14 లక్షల కోట్ల అప్పగించిన నేడు చంద్రబాబు ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు.చంద్రబాబు పాలనపై నమ్మకంతో వెళ్లిన పరిశ్రమలతో పాటు కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాబోతు న్నాయన్నారు. డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీతో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కల్పిస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

# గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

**రోజూ ఫొటోలు పంపాల్సిందే...**

బీసీ విద్యార్థుల భద్రతకు చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తోంది. దీనిలో భాగంగా గురుకులా నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు జిల్లా అధికారులు తరుచూ విజిట్ చేస్తున్నా... స్వయంగా గురుకుల సిబ్బందే బాధ్యత వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరుగుదొడ్లు, బాత్రూమ్ లు, పరిసరాల శుభ్రత, మెనూ అమలు, ఆహార్యం నాణ్యత, స్టడీ అవర్ల నిర్వహణ ఇలా అన్నింటిపైనా వాట్సాప్ ద్వారా ఫొటోలను నేరుగా గురుకుల కార్యదర్శికి పంపేలా ఆదేశాలు జారీచేసింది. ప్రతి రోజూ శుభ్రపరిచిన మరుగుదొడ్లు, బాత్ రూమ్ ల ఫొటోలను గురుకులాల వార్డెన్లు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి, సిబ్బంది వాటిని రుచి చూసిన తరవాత విద్యార్థులకు అందిస్తారు. ఈ ఫొటో కూడా పంపాల్సి ఉంటుంది. స్టడీ అవర్ల నిర్వహణతో విశ్రాంతి గదుల శుభ్రతపైనా కూడా ఫొటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫొటోలను మంత్రి సవిత, గురుకుల కార్యదర్శి మాధవీలత ఎప్పకప్పుడు పరిశీలిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తుంటారు.

**గురుకుల సీట్లకు విపరీతమైన డిమాండ్**

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ బిడ్డలకు ఎంజేపీ స్కూళ్ల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తోంది. నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో ప్రతి ఏటా టెన్త్, ఇంటర్, డిగ్రీలో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నాయి. ముఖ్యంగా టెన్త్ లో ఏటా వంద శాతం మేర ఫలితాలు వస్తున్నాయి. ఎంజేపీ విద్యార్థులు విద్యలో రాణిస్తూనే క్రీడల్లోనూ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటుతున్నారు. దీంతో ఎంజేపీ స్కూళ్లలో తమ పిల్లలను చేర్పడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏటా ఎంజేపీ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గురుకులాల ప్రవేశ పరీక్షలకు అత్యధిక మంది విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వస్తున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నూతన ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. గడిచిన ఎనిమిది నెలల కాలంలో పెనుకొండలోని రాంపురంలోనూ, నెల్లూరు జిల్లా ఆత్మకూరులోనూ నూతన గురుకులాల స్కూళ్లను చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది.

# ఓటర్లు తమ ఓటు ద్వారానే చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వెయ్యాలి



ఏలూరు జిల్లా రాయల్ జర్నలిజం.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏలూరు నియోజకవర్గంలోని 35, 40వ డివిజన్ 12 పంపులు సెంటర్లోని గాంధీనగర్ కొనత పాఠశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్హులైన పట్టబద్రులందరూ ఈ ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని రెడ్డి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా బద్రులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర%శీ%కి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.అనంతరం సెయింట్ జేవియర్ బాయ్స్ కాన్వెంట్, ఏఆర్డిజికే స్కూల్, పిడిబిటి జూనియర్ కళాశాల, కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు ఏలూరులోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు.. ఓటింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి, అక్కడి ఓటర్లతో స్వయంగా మాట్లాడి, పట్టబద్దులైన ఓటర్లందరినీ ఈ ఎన్నికల్లో భాగస్వాములను చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఓటు ద్వారానే చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని పట్టబద్రులకు ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జ్ జనసేన రవి,2 టౌన్ మహిళ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ సుజాత, నాయకులు గొడవర్తి నవీన్,వాసు నాయుడు, కొండేటి రమేష్,బుద్ధా నాగేశ్వరరావు, రామ్ లక్ష్మణ్, వీర మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం కేసులో వైసీపీ కౌన్సిలర్ జయరాజు తో పాటు ముగ్గురు వ్యక్తులు అరెస్టు..

## 85 బాక్షులు నిబ్బులు స్వాధీనం....



నరసాపురం రాయల్ జర్నలిజం

నరసాపురం మండలం కొప్పరు గ్రామంలోని చేపల చెరువులో పట్టుబడ్డ నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కేసులో ఎక్సైజ్ పోలీసులు నలుగురిని అరెస్టు చేసి 4125 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె వి ఎస్ ప్రభు కుమార్ తెలిపారు.. అరెస్ట్ అయిన నిందితుల్లో నరసాపురం మున్సిపల్ వైసిపి కౌన్సిలర్ బర్రె జయరాజు, దిడ్ల రామకృష్ణ, గొల్లమందల రాజబాబు కత్తిమండ జయ బాబులు ఉన్నారు నిందితులకు యానం నుంచి కోనాల భరత్ రెడ్డి మద్యాన్ని సరఫరా చేసినట్లు విచారంలో వెల్లడైందన్నారు. అతని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను యానం పంపామని తెలిపారు. పట్టుబడ్డ మద్యం సీసాల పై గోవా లిక్కర్ గా ముద్రించి ఉందన్నారు ఈ కేసులో భరత్ రెడ్డి ని అరెస్టు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు

# రెండవ రోజు భక్తులతో కిటకిటలాడిన బలివేక్షేత్రం



ఏలూరుజిల్లా రాయల్ జర్నలిజం -ఏలూర జిల్లా లో మహా శివ రాత్రి సందర్భంగా ముసునూరు మండలం బలివే గ్రామంలో వేంచేసి యున్న శ్రీ రామలిం గేశ్వర స్వామికి బుధవా రం నాడు భక్తుల తాకిడి లక్షకు చేరుకుంది,జిల్లా నలుమూల లనుండి బలివే కు చేరుకున్న భక్తులు శివనామ స్మరణతో తమ్మిలేరు లో మూడు మున కలు మునిగి పితృ దేవతలకు మైలు తెప్పలు తీర్చారు, అనంతరం శివుడు కొలువై ఉన్న బలివే లో తమవారు అందించే పిండ ప్రధానాలు అందుకునేందుకు మహా శివరాత్రి సందర్భంగా మూడు రోజులు తమ రక్త సంబంధీకులు రాక కోసం ఎదురు చూస్తారని హిందువుల నమ్మకం,ఆ ధర్మా శాస్త్రాన్ని ఆచరించ డానికి చనిపోయిన వారికి ఈ మహా శివరాత్రి నాడు పిండం అందిస్తే వారు ఆరగించి సంతృప్తి చెందుతారని చనిపోయిన వారి భందువుల ఆశ,ఇదే మహాశివరాత్రి కీవున్న ప్రత్యేకత,బలివే ఉత్సవాల రెండవ రోజు కూడా భక్తులు బలివే లో కిటకిట లా డారు,ఈ సందర్భం గా భక్తులు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు,ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పామర్తి సీతారామయ్య మీడియాతో మాట్లాడుతూ బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం యొక్క విశిష్టతను అట్లాగే 32 సీసీ కెమెరాలతో, డ్రోన్ సహాయంతో పోలీసు వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా "బేబీ ఫీడ్ "ను ఏర్పాటు చేశామని తెలియపరిచారు.

# విద్యావంతులు బాధ్యతాయుతంగా పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవడం శుభ పరిణామం బడేటి చంటి



ఏలూరుజిల్లా రాయల్ జర్నలిజం విద్యావంతులైన ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటుహక్కు వినియోగిం చేందుకు పెద్ద ఎత్తున ముందుకు రావడం శుభపరిణామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తిని పట్టభద్రులైన ఓటర్లలో తిరిగి కలిగించే విషయంలో సందేశాత్మకంగా పయనం సాగించామని గుర్తుచేశారు. ఏలూరులో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. స్థానిక 12 పంపుల సెంటర్లోని గాంధీనగర్ నగర పాలక ఉన్నత పాఠశాలలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఓటర్లను కలుసుకుని ఓటింగ్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతోందో తెలుసుకున్నారు. అనంతరం ఆయన సెయింట్ గ్జేవియర్ హైస్కూల్, ఏఆర్డిజికే స్కూల్, కేపిడిటి హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటూ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈక్రమంలో అక్కడి ఓటర్లతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే చంటి ఓటింగ్ ప్రక్రియలో తమకు తెలిసిన పట్టభద్రులైన ఓటర్లందరినీ భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ద్వారానే చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని వారికి సూచించారు. ఇక ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 90శాతం పోలింగ్ ప్రక్రియే లక్ష్యంగా పట్టభద్రులైన ఓటర్లలో అవగాహన కల్పించేందుకు కృషిచేశామన్నారు. దాంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఓటర్ల చైతన్యం వెల్లివిరిసిందన్నారు. ఇది ఎంతో శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఆదర్శవంతమైన సందేశాన్నిచ్చేందుకే తాను కూడా ఓటుహక్కు వినియోగించుకున్నానని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఆయన వెంట కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఈతకోట శ్రీనివాసరావు, పూజారి నిరంజన్, నెరుసు గంగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, వందనాల శ్రీనివాస్, అమరావతి అశోక్, చోడే బాలు, మంచెం మైబాబు, ఘంటా ప్రసాదరావు ఉన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు కళ్లు చెదిరే విరాళం..



హైదరాబాద్: హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు ఓ దాత భారీ విరాళం ప్రకటించారు. హాస్పిటల్ అభివృద్ధికి రూ. 10 కోట్లు విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు హాస్పిటల్ ఛైర్మన్ బాలకృష్ణకు తొలి విడతగా రూ. 5 కోట్ల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులను బాలకృష్ణ ఘనంగా సన్మానించారు.హైదరాబాద్ నగరంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఎంతో మందికి ప్రాణదానం చేసిన సంగతి తెలిసిందే. క్యాన్సర్‌తో పోరాడుతున్న చాలా మందికి తిరిగి ఊపిరిపోసింది. అలాంటి ఆసుపత్రి అభివృద్ధికి ఓ దాత భారీగా విరాళాన్ని అందించారు. క్యాన్సర్‌పై పరిశోధనలకు పెద్దపీట వేసేందుకు దాంతో పాటుగా.. ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను విస్తరించటం, లేటెస్ట్ రీసెర్చ్ ఎక్విప్‌మెంట్ సమకూర్చుకునేందుకు బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ నిర్ణయించింది.ఈ నేపథ్యంలో అమెరికాలో స్థిరపడిన తెలుగు వైద్యుడు రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులు కళ్లు చేదిరే మ్మొత్తంలో విరాళం ప్రకటించారు. ఆసుపత్రి అభివృద్ధికి కోసం రూ.10 కోట్లు విరాళంగా ప్రకటించారు. బుధవారం (ఫిబ్రవరి 26) హాస్పిటల్‌లో వారు బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ ఛైర్మన్, సినీ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలిసి తొలి విడతలో రూ.5 కోట్ల విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులను ఛైర్మన్ బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. కొత్తగా నెలకొల్పనున్న కేంద్రానికి 'కల్యాణి ప్రసాద్ పరిశోధనా కేంద్రం'గా నామకరణం చేయనున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు.ఎన్టీఆర్ ట్రస్ట్‌కు పవన్ భారీ విరాళం ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్‌కు ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే. 15 రోజుల క్రితం విజయవాడలో నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్‌కు పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈ ఈవెంట్‌కు తాను టికెట్ తీసుకోకుండా వచ్చానని.. అందుకే తన వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నట్లు పవన్ వెల్లడించారు. తన దగ్గరికి కూడా చాలా మంది బాధితులు వస్తుంటారని.. అలాంటి వారికి సాయం చేయాలని తాను ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందించే తీరు అద్భుతంగా ఉంటుందన్నారు.

# ఏపీలో కొత్తగా రైల్వే లైన్లు.. ఈ రూట్‌లోనే, రూ.600 కోట్లు కేటాయింపు..




అమరావతి : గుంతకల్లు రైల్వే డివిజన్‌కు సంబంధించి అధికారులు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఈ లైన్ల కోసం రూ.600 కోట్లు కేటాయించగా.. పనులు జరుగుతున్నాయి. గుంతకల్ల జంక్షన్‌లో ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేస్తున్నారు. ఈ లైన్ పూర్తి చేస్తే గూడ్సు రైళ్లు గుంతకల్లుకు వెళ్లకుండా నేరుగా గుంతకల్లు పడమర రైల్వే స్టేషన్‌వైపు వెళ్లేందుకు వీలు ఉంటుంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన గుంతకల్లు రైల్వే డివిజన్‌కు సంబంధించి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గూడ్స్ రైళ్ల కోసం పడమర గుంతకల్లు రైల్వేస్టేషన్ దగ్గర కొత్త లైన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కొత్త రైల్వే లైన్ల కోసం రూ.600 కోట్లు కేటాయించగా.. ఈ పనులు వేగవంతం చేశారు. గూడ్స్ రైళ్లు ప్రయాణికుల రైళ్లకు ఇబ్బందిగా మారకుండా ఈ ప్లాన్ చేశారు. అంటే గూడ్స్ రైళ్లు గుంతకల్లు జంక్షన్‌లోకి రాకుండా నేరుగా పడమర గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు వెళ్లేలా లింక్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న నాలుగు రైలు మార్గాలకు తోడు మరో రెండు లైన్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కొత్త లైన్లకు సంబంధించిన భూ సేకరణ, రైలు బ్రిడ్జిల కోసం అవసరమైన సిమెంటు గిర్డర్ల తయారీ పనులు జరుగుతున్నాయి. మొత్తం ఆరు రైలు మార్గాలు పడమర గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో కలుస్తాయంటున్నారు అధికారులు.పడమర గుంతకల్లు రైల్వేస్టేషన్ గుంతకల్లు-బళ్లారి సెక్షన్‌లో పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. అటు బళ్లారి వైపు నుంచి రెండు లైన్లు.. ఇటు గుంతకల్లు నుంచి మరో రెండు లైన్లు పడమర గుంతకల్లు రైల్వేస్టేషన్ మీదుగా వెళుతున్న సంగతి తెలిసిందే. గుంతకల్లుకు 8 కిలోమీటర్ల దూరంలో గుంతకల్లు-గుంటూరు రైలుమార్గంలో మల్లప్పగేటు స్టేషన్ ఉన్న సంగతి తెలిసిందే. అక్కడి నుంచి ఆయా రైలు మార్గాల మీదుగా రోడ్డు ఓవర్ రోడ్డు బ్రిడ్జితో రైల్వే లైన్‌ను పడమర గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు నిర్మాణం జరుగుతోంది. ఈ రైల్వే లైన్ కోసం రూ.300 కోట్లు కేటాయించారు.ఈ లైనుతో గూడ్సు రైళ్లు గుంతకల్లు జంక్షన్‌లోకి రావాల్సిన అవసరం ఉండదు.. అవి నేరుగా గుంటూరు, బళ్లారి వైపునకు వెళతాయన్న మాట. మరోవైపు గుంతకల్లుకు 10 కిలోమీటర్ల దూరంలో గుంతకల్లు-ఆదోని రైలు మార్గంలో నంచెర్ల స్టేషన్ ఉంది. అక్కడి నుంచి పడమర గుంతకల్లు స్టేషన్‌ను కలుపుతూ లైన్ ప్లాన్ చేశారు.. దీని కోసం రూ.300 కోట్లు కేటాయించారు. పైన తెలిపిన ఈ రెండు లైన్లు పూర్తి చేస్తే రైళ్లు సకాలంలో నడవడానికి వీలుగా ఉంటుందంటున్నారు. అలాగే పడమర గుంతకల్ల రైల్వే స్టేషన్‌లో భవనాలు, యార్డు విస్తరణ పనుల కూడా చేపడుతున్నారు. మల్లప్పగేటు స్టేషన్‌లో యార్డు ఏర్పాటు చేస్తున్నామన్నారు అధికారులు.

# తుది దశకు చేరుకున్న ఏపీ బడ్జెట్ కసరత్తు.. కీలక శాఖలకు భారీగా కేటాయింపులు.!




అమరావతి : ఏపీ బడ్జెట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర %+ూణ్రూ% వృద్ధి రేటు 15 శాతం సాధించడం, 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోంది.సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు. మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో రూ.60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత క్లారిటీ ఇవ్వనుంది. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బడ్జెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే రూ.37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం.. మార్చి 1 నుంచి పది లక్షల విద్యార్థులకు పరీక్షలు షురూ!



10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఇప్పటికే ఇంటర్ బోర్డు జారీ చేసింది. హాల్‌టికెట్లను విద్యార్థులే నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.మరోవైపు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి నుంచి ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు

చేశారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా అధికారులు గుర్తించారు. వీటన్నింటిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి అమరావతిలోని చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించనున్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగా మూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబరు 18004251531 ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను కూడా నెలకొల్పనున్నారు..పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రానికి బయటే వదిలేసి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవ డానికి వీలుగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరిచి.. ఎలాంటి లీకేజీలకు తావులేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు.

# సంతకం పెట్టొద్దని భార్యకు చెప్పిన పోసాని కృష్ణమురళి.. అరెస్ట్ సమయంలో ట్విస్ట్, ఏమైందంటే



హైదరాబాద్: నటుడు పోసాని కృష్ణమురళిని అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఉన్న నివాసంలో పోసాని కృష్ణ మురళిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను హైదరాబాద్ నుంచి ఓబులవారిపల్లెకు తరలించారు.. అయితే పోసానిని అరెస్ట్ చేసే సమయంలో కొంత హైడ్రామా నడిచింది. పోసాని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.. తనకు ఆరోగ్యం సరిగా లేదని.. కాస్త కోలుకున్న తర్వాత నోటీసులు ఇస్తే తానే విచారణకు హాజరవుతాను అన్నారు.ఆంధ్రప్రదేశ్ పోలీసులు నటుడు పోసాని కృష్ణమురళిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. బుధవారం రాత్రి గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. పోసాని అరెస్టు సమయంలో కొన్ని నాటకీయ పరిణామాలు కనిపించాయి.. పోలీసులు వచ్చిన సమయంలో కొద్దిసేపు హైడ్రామా నడిచింది. ఓబులవారిపల్లె పోలీసులు హైదరాబాద్ రాయదుర్గం పోలీసుల్ని కలిశారు.. వారి సహకారంతో పోసోని ఇంటికి వెళ్లారు. ఏపీ పోలీసుల ఎంట్రీతో పోసాని ఒకింత షాకయ్యారు. తాము ఆంధ్రప్రదేశ్ పోలీసులమని.. అక్కడ నమోదైన కేసులో అరెస్ట్ చేసేందుకు వచ్చామని చెప్పారు.పోసాని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. 'మీరెవరో నాకు తెలీదు. నేను మీతో ఎందుకు రావాలి' అంటూ ప్రశ్నించారు. 'నాకు ఆరోగ్యం సరిగా లేదు.. ఆస్పత్రిలో ట్రీట్మెంట్ చేయించుకోవాలి.. నోటీసులు ఇస్తే కాస్త కోలుకున్న తర్వాత పోలీసుల విచారణ వస్తాను' అన్నారు. 'మేము చట్టప్రకారమే అరెస్ట్ చేయడానికి వచ్చాము.. సహకరించండి' అని పోలీసులు కూడా పోసానిని కోరారు. అప్పుడు 'మీరు మా ఇంట్లోకి ఎలా వస్తారు' అని పోసాని ప్రశ్నించారు. 'మేం అరెస్ట్ చేయాలంటే ఎక్కడికైనా వస్తాం'అంటూ పోలీసులు చెప్పారు. ఈ క్రమంలో పోలీసులు, పోసాని మధ్య వాగ్వాదం జరిగింది. అరెస్ట్ చేస్తున్నట్లు పోలీసులు నోటీసులు ఇస్తుండగా.. పోసాని తీసుకోలేదు. ఆ తర్వాత పోసానిని అరెస్ట్ చేస్తున్నామని చెప్పి.. ఆయన భార్యకు నోటీసులు ఇవ్వబోయారు. అయితే ఆ నోటీసులపై సంతకం పెట్టొద్దని పోసాని భార్యతో అన్నారు. అయితే చివరికి నోటీసు ఇచ్చి ఆయన్ను అరెస్ట్ చేసి అన్నమయ్య జిల్లాకు తీసుకెళ్లారు. ఆయన్ను ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. అనంతరం రైల్వేకోడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరుస్తారని తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో పోసానికి ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్‌గా పదవి దక్కింది. అయితే ఆయన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌తో పాటుగా మరికొందరు నేతలపై కుటుంబాల్లోని మహిళలపై అసభ్య పదజాలంతో మాట్లాడారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోసానిపై పలు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేయగా.. వరుసగా కేసులు నమోదయ్యాయి.పోసాని కృష్ణమురళిపై అన్నమయ్య జిల్లా ఓబులవారి పల్లి పోలీస్ స్టేషన్‌లో జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ జోగినేని మణి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై కేసు నమోదు చేశారు. పోసానిపై బీఎన్ఎస్‌లోని 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద నమోదైన కేసులో తాజాగా అరెస్ట్ చేశారు పోలీసులు. అలాగే సమ్మెపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా పోసానిపై మరో కేసు నమోదైనట్లు చెబుతున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పోసానిపై కేసులు నమోదయ్యాయి. అయితే ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత పోసాని మీడియా ముందుకు వచ్చారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని.. ఇక జీవితంలో రాజకీయాల గురించి మాట్లాడనని చెప్పిన సంగతి తెలిసిందే.పోసాని అరెస్ట్‌పై వైఎస్సార్‌సీపీ మహిళా నేత శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సమయం లేదు సందర్భం అసలే లేదు రేపటి డేట్ తో ఇవ్వాళా అరెస్ట్ అనే సోయి అసలే లేదు ఆడలేక మద్దెలు అడ్డు అన్నట్టు హామీలు అమలు చెయ్యడం చేతగాని పెద్ద మనుషులు అక్రమ అరెస్టులతో కక్ష్యపూరిత రాజకీయాలకు తెరలేపారు శివరాత్రి పూట ఇంటిపై దాడి చేసి పోసాని గారి అక్రమ అరెస్టు కూటమి ప్రభుత్వం అరాచకానికి నిలువెత్తు నిదర్శనం' అని మండిపడ్డారు.పోసాని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు మాజీ మంత్రి కురసాల కన్నబాబు. ప్రజాస్వామ్యంలో కక్ష రాజకీయాలు మంచివికావని.. రాజకీయాలనుంచి దూరంగా వెళ్తున్నాని పోసాని ఎప్పుడో ప్రకటించారన్నారు. అయినా ఆయనపై దుర్మార్గంగా కేసులు పెట్టారని.. కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మర్చిపోవద్దన్నారు. బ్రిటిష్ పాలనలో స్వేచ్ఛగా ఉన్నావేమోనన్న భావన ప్రజలకు వస్తోందన్నారు.చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి మేరుగ నాగార్జున. పోసాని అరెస్టుతో ప్రభుత్వం అరాచకం తీవ్రస్థాయికి చేరినట్టైందని.. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు ఎల్లకాలం కొనసాగవన్నారు. కచ్చితంగా ప్రజలు గుణపాఠం చెప్తారని.. చట్టానికి వ్యతిరేకంగా నడుచుకోవద్దని పోలీసులను కోరుతున్నామన్నారు. పోసాని ఆరోగ్యానికి ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# వక్ఫ్ బిల్లుకు కేంద్రం లైన్ క్లియర్-జేపీసీ సిఫార్సుల ఆమోదం..!




అమరావతి : దేశవ్యాప్తంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తుల చట్టబద్ధతను తేల్చేందుకు ఉద్దేశించిన చట్ట సవరణ బిల్లును పార్లమెంట్ లో తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా గతంలో లోక్ సభలో ప్రవేశపెట్టినప్పుడు తలెత్తిన అభ్యంతరాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ చేయించిన కేంద్రం.. ఇప్పుడు జేపీసీ ఇచ్చిన సిఫార్సుల్ని ఆమోదించింది. దీంతో తిరిగి దీన్ని లోక్ సభలో ప్రవేశపెట్టేందుకు అడ్డంకులు తొలగిపోయాయి.దేశంలోని ఆస్తుల్లో మూడో అతిపెద్ద ఆస్తి వక్ఫ్ భూములు, ఆస్తుల చట్టబద్ధతను నిర్ధారించేందుకు మోడీ సర్కార్ ఎప్పటి నుంచోప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా గతేడాది ఆగస్టు 8న పార్లమెంట్ లో చట్ట సవరణకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. అయితే ఆదిలోనే దీనికి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా విపక్ష పార్టీలతో పాటు ఎన్డీయే కూటమిలోని పక్షాలు కూడా వ్యతిరేకత తెలపడంతో వెంటనే జేపీసీకి పంపుతున్నట్లు ప్రకటించి ఈ వివాదం నుంచి కేంద్రం తాత్కాలికంగా బయటపడింది.ఆ తర్వాత బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలో వివిధ పార్టీల ఎంపీలతో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వక్ఫ్ చట్టంపై అభిప్రాయాలు సేకరించి ఫిబ్రవరి 13న తన నివేదికను కేంద్రానికి సమర్పించింది. దీంతో జేపీసీ చేసిన 14 సిఫార్సులను కేంద్ర మంత్రివర్గం తాజాగా ఆమోదించింది. మార్చి 10 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో అర్ధభాగంలో ఈ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.కేంద్ర మంత్రివర్గం గత వారం జేపీసీ సిఫార్సులకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. ముఖ్యంగా, వక్ఫ్ (సవరణ) బిల్లు కేంద్రం, రాష్ట్రాలలోని వక్ఫ్ బోర్డులను నియంత్రించే ప్రస్తుత వక్ఫ్ చట్టానికి 44 మార్పులను ప్రతిపాదించింది. సమాజ ప్రయోజనాల కోసం ముస్లింల మతపరమైన దానం అయిన వక్ఫ్ ఆస్తుల పాలన, నిర్వహణలో గణనీయమైన మార్పులు ఇందులో ఉన్నాయి.

# వందేళ్ల పండుగ మహా కుంభమేళా ముగింపు.. 45 రోజుల్లో ఎంతమంది వచ్చారంటే.?



న్యూఢిల్లీ : ఒక మహాయజ్ఞం ముగిసింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాద్భుతాన్ని ఈ తరం చూడగలిగింది. పుణ్యస్నానాలు చేసి తరించింది. ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాతో.. పవిత్ర సంగమం పులకించింది. యావత్ దేశం తిలకించింది. 45రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాకు.. 66 కోట్ల మందికి పైగా హాజరయ్యారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. చివరిరోజైన మహాశివరాత్రి నాడు.. 2కోట్ల మంది భక్తులు కుంభమేళాకు హాజరయ్యారు.జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26తో ముగిసింది. ఈ 45 రోజులపాటు.. దారులన్నీ ప్రయాగ్‌రాజ్‌వైపే అన్నట్లు సాగింది మహాకుంభమేళా. చిన్న, పెద్ద తేడా లేకుండా.. కోట్ల మంది ప్రజలు ప్రయాగ్‌రాజ్ బాట పట్టారు. బస్సులు, కార్లు, రైళ్లలో తరలివెళ్లారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ సైతం కుంభమేళాకు హాజరయ్యారు. దేశంలోని అనేక రాష్ట్రాల సీఎంలు, సినీతారలు కుంభమేళాలో పాల్గొని.. పవిత్ర స్నానాలు ఆచరించారు. 13 అఖాడాలు మూడు ప్రధాన పండుగలైన మకర సంక్రాంతి, మౌని అమావాస్య, బసంత్ పంచమి నాడు అమృత స్నానాలు చేశారు. చివరిరోజున కుంభమేళాలో భక్తులపై హెలికాప్టర్‌తో మరోసారి పూలవర్షం కురిపించడంతో పాటు డ్రోన్ షో, ఎయిర్ షోలు నిర్వహించారు.మౌని అమావాస్య రోజు తొక్కిసలాట మినహా.. మిగతా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూపీ సర్కార్ అద్భుతమైన ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఇబ్బందులు లేకుండా 15వేల మంది పారిశుద్ధ్య కార్మికులు 24 గంటలూ విధుల్లో ఉన్నారు. ఘాట్లు, సంగమం దగ్గర రాష్ట్ర, కేంద్ర బలగాలతో నిఘా పెట్టారు.ఏఐ-ఆధారిత కెమెరాలు, యాంటీ-డ్రోన్లు మొదలైన అనేక అత్యాధునిక వ్యవస్థలను ఉపయోగించారు. ట్రాఫిక్‌తో భక్తులు కాస్త ఇబ్బందులు పడ్డా.. కుంభమేళాలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కుంభమేళాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్. ప్రపంచంలోని హిందువుల జనాభాలో సగం మందికి పైగా కుంభమేళాకు వచ్చారని చెప్పారు.కుంభమేళా అనేది ప్రతి నాలుగేళ్లకు ఓసారి జరుగుతుంది. మహా కుంభమేళా 144 సంవత్సరాలకు ఓసారి జరుగుతుంది. ప్రయాగ్‌రాజ్‌లో తదుపరి మహా కుంభమేళా 2వేల 169వ సంవత్సరంలో జరుగుతుంది. రాబోయే ఐదేళ్లలో నాలుగు కుంభమేళాలు జరగనున్నాయి. 2027లో ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో, మహారాష్ట్రలోని నాసిక్‌లో కుంభమేళాలు జరుగుతాయి. హరిద్వార్‌లో జరగబోయేది అర్ధ కుంభమేళా, నాసిక్‌లో జరగబోయేది పూర్ణ కుంభమేళా. గోదా వరి నది పవిత్ర ఒడ్డున నాసిక్ నుంచి 38 కి.మీ దూరంలోని త్రయంబకేశ్వర్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది. అర్ధ కుంభ మేళా ఆరేళ్లకు ఒకసారి వస్తుంది. పూర్ణ కుంభమేళా 12 ఏళ్లకు ఒకసారి వస్తుంది. ఇక 2028లో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలోనూ పూర్ణ కుంభమేళా జరుగుతుంది. 2030లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అర్ధ కుంభమేళా జరుగుతుంది.

# సచివాలయాల సిబ్బందికి కొత్త విధులు- తేలిన లెక్కలు..!




అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సచివాలయ సిబ్బంది క్రమబద్ధీకరణ దిశగా కసరత్తు చేసింది. గ్రామ, వార్డు సచివాల యాల్లో గుర్తించిన మిగులు సిబ్బంది లెక్కలను అధికారికంగా తేల్చారు. ఇప్పుడు వారి సేవల విని యోగం పైన తాజాగా నిర్ణయం తీసుకున్నారు. మిగులు సిబ్బందిని ప్రభుత్వ శాఖలకు కేటాయింపు పైన తొలుత ప్రతిపాదనలు వచ్చాయి. కాగా, ఇప్పుడు ప్రభుత్వం వీరికి కొత్త బాధ్యతలు అప్పగించే లా నిర్ణయం తీసుకుంది.

క్రమబద్ధీకరణ : వైసీపీ హయాంలో ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాల సేవల పైన కూటమి ప్రభుత్వం ఫోకస్ చేసింది. వాలంటీర్ల వ్యవస్థ అందుబాటులో లేకపోవటంతో సచివాలయ సిబ్బందితోనే ప్రతీ నెలా పెన్షన్లను పంపిణీ చేయిస్తోంది. ఇతర విధులను అప్పగిస్తోంది. ఇక, సచివాలయాల క్రమబద్ధీకరణ లో భాగంగా ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ముందుగా సిబ్బంది సర్దుబాటు పైన అధికారులు జిల్లాల వారీగా వివరాలు సేకరించారు. సచివాలయాల్లో మిగులు సిబ్బంది గుర్తించారు. వీరిని క్షేతస్థాయిలో యాస్పిరేషనల్ ఫంక్షనరీస్ గా వినియోగించుకోవాల ని భావిస్తోంది. ఈ మేరకు కొత్త ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 15,498 మందిని మిగులు ఉద్యోగులు ఉన్నట్లు ప్రభుత్వం లెక్కలు తేల్చింది.

లెక్కల పై స్పష్టత : గ్రామ సచివాలయాల్లో 12,126 మంది, వార్డు సచివాలయాల్లో 3,372మంది మిగులు ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. గ్రామ సచివాలయాల్లో మిగులు ఉద్యోగుల్లో అత్యధికంగా సర్వేయర్లు (గ్రేడ్- 3) 4,722మంది, గ్రామ మహిళా పోలీసులు 2,107 మంది, వీఆర్‌ఓలు 2,899 మంది వార్డు ప్లానింగ్, రెగ్యులరేషన్ కార్యదర్శులు 1,336మంది ఉన్నారు. వార్డు సచివాలయాల్లో అత్యధికంగా వార్డు రెవెన్యూ కార్యదర్శులు 1,006మంది, వార్డు, ప్లానింగ్ రెగ్యులేషన్ కార్య దర్శులు 1,336 మంది మిగులు సిబ్బంది ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఇక, వీరిలో అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్వర్ణాంధ్ర విజన్ - 2047 కోసం విధుల్లో వినియోగించుకు నేలా వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది.

కొత్త బాధ్యతలు : క్షేత్రస్థాయిలో విజన్ లక్ష్యాల అమలు తీరును పర్యవేక్షించడం, అందుకు అవసరమైన సూచన లు చేయడం వంటి విధుల ను అప్పగించనుంది. ప్రభుత్వ ఆదేశాలు మారుమూల గ్రామాల్లో సైతం అమలయ్యేలా మార్గదర్శకా లు సిద్ధం చేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి వీరికి ఈ బాధ్యతలు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. మిగులు ఉద్యోగులుగా గుర్తించిన వారి విద్యార్హతల ఆధారంగా విధులు కేటాయించేలా ప్రణాళికా శాఖ సమాచారం సేకరిస్తోంది. ప్రభుత్వం ఈ కొత్త బాధ్యతల అప్పగింత పైన తుది కసరత్తు తరువాత అధికారికంగా నిర్ణయం వెల్లడించనుంది.

# బ్రాండ్ పేరిట నకిలీ పాలు.. అలాంటి మిల్క్ కొనుగోలు చేయకండి



హైదరాబాద్: విజయ డెయిరీ పేరుతో మార్కెట్‌లో నకిలీ పాలను విక్రయిస్తున్నారని డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. విజయ పేరుతో ఎవరైనా నకిలీ పాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అలాంటి పాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ పాల విక్రయంపై లీగల్ యాక్షన్ తీసుకోనున్నట్లు వెల్లడించారు.ఇటీలవ కాలంలో కల్తీ రాయుళ్లు రెచ్చిపోతున్నారు. కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా ప్రతీది కల్తీ చేస్తున్నారు. వంటంట్లో నిత్యవసర సరుకులైన కారం, పసుపు, నూనె, అల్లం వెల్లుల్లి పేస్టు నుంచి చిన్న పిల్లలు తిని చాక్లెట్లు, తాగే పాలు కూడా కల్తీ చేస్తున్నారు. ఎలాంటి ఆహార భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. వాటికి బ్రాండెడ్ కంపెనీల స్టిక్కర్లు అంటించి చిన్న చిన్న కిరాణా దుకాణాలు మ్మొదలుకొని స్టార్ హోటళ్ల వరకు సరఫరా చేస్తున్నారు.తాజాగా బ్రాండెడ్ కంపెనీ పేరుతో నకిలీ పాలు తయారు చేస్తన్నట్లు విజయ తెలంగాణ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి వెల్లడించారు. విజయ డెయిరీ పేరుతో నకిలీ పాలను మార్కెట్‌లో విక్రయిస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. కొంతమంది ప్రైవేట్ డైరీ వారు విజయ పేరుతో విజయ తెలంగాణ పాల ప్యాకెట్లను విక్రయిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అలాంటి పాలను కొనుగోలు చేయవద్దని ప్రజలకు సూచించారు. ప్రజలు విజయ తెలంగాణ అని బ్రాండ్ ఉంటేనే పాలను కొనుగోలు చేయాలని సూచించారు. విజయ బ్రాండింగ్ పేరు, లాఫింగ్ కౌ లోగోను వాడుకుంటూ పాలను విక్రయించే హక్కు జిల్లా యూనియన్లు, ప్రైవేటు సంస్థలకు లేదని స్పష్టం చేశారు. విజయ బ్రాండ్ ప్రైవేట్ డెయిరీలు వినియోగి ంచడం చట్టరీత్యా నేరమన్నారు.ఎవరైనా తెలంగాణ నకిలీ పాలను డిస్ట్రిబ్యూటర్స్ వెండర్స్ కొనుగోలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తాము కోర్టును ఆశ్రయించడం జరిగిందని చెప్పారు. పాలు ప్రజల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి తమ లోగోను పరిశీలించి కొనుగోలు చేయాలని గుత్తా అమిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విజయ పాలు దాని అనుబంధ ప్రొడక్ట్స్ చాలా వరకు నకిలీ తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఒరిజినల్ విజయ డెయిరీ పాలను మాత్రమే గుర్తించి వాడాలన్నారు. లేదంటే అనారోగ్యం బారిన పడే ఛాన్స్ ఉందని చెప్పారు.

# గేరు మార్చిన చంద్రబాబు - నేతలకు పిలుపు, కీలక నిర్ణయం..!



అమరావతి :ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. ఈ బడ్జెట్ లో కేటాయింపుల పైన కూటమి పార్టీల్లో భారీ అంచనాలు ఉన్నాయి. బడ్జెట్ తరువాత చంద్ర బాబు పార్టీ నేతలతో కీలక భేటీకి నిర్ణయం తీసుకున్నారు. తాజా రాజకీయ సమీకరణాలు.. మారుతున్న లెక్కలు పైన చర్చించటంతో పాటుగా భవిష్యత్ కార్యా చరణ డిసైడ్ చేయనున్నారు. పథకాలకు చేసే కేటాయింపుల పైన ప్రజల్లోకి వెళ్లేలా పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసేలా కొత్త యాక్షన్ ప్లాన్ ప్రకటించనున్నట్లు సమాచారం.

ప్రత్యేక సమావేశం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రజల ముందుకు తీసుకొస్తోంది. 2025-26 వార్షిక బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల శుక్రవారం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టనున్నారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ఏపీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో చేసే ప్రతిపాదనల పైన ఆసక్తి నెలకొంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే మే నెలలో తల్లికి వందనం, మూడు విడత ల్లో అన్నదాత సుఖీభవ అమలు దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పథకాలకు బడ్జెట్ లో కేటాయింపులు చేయటం ఖాయంగా కనిపిస్తోంది.

దిశా నిర్దేశం : బడ్జెట్ ముగిసిన తరువాత పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశం కావా లని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. అసెంబ్లీ కమిటీ హాల్ లో ఈ సమావేశం జరగ నుంది. తొమ్మిది నెలల కూటమి పాలనలో సాధించిన పురోగతి.. బడ్జెట్ లక్ష్యాల పైన ఈ భేటీలో చంద్రబాబు వివరించనున్నారు. ఆర్ధికంగా కష్టాలు ఉన్నా.. సంక్షేమ పథకాలకు చేసిన కేటాయింపు ల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లే అంశం పైన దిశా నిర్దేశం చేయనున్నారు. ఇక, తాజాగా చోటు చేసు కుంటున్న రాజకీయ పరిణామాలు.. సం ఘటనల పైన చంద్రబాబు స్పందించే అవకా శం ఉంది. ప్రభుత్వం - పార్టీ సమన్వయంతో ముం దుకు వెళ్లే అంశం పైన స్పష్టత ఇవ్వనున్నారు.

కార్యాచరణ : ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంతో తన ఆలోచనలను చంద్రబా బు వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. మిత్రపక్షా లకు రెండు స్థానాలు ఇవ్వాల్సి ఉండటం తో.. మూడు స్థానాలే టీడీపీకి దక్కే ఛాన్స్ ఉంది. దీంతో.. అభ్యర్థుల ఖరారు .. భవిష్యత్ అవకాశాల పైన చంద్రబాబు క్లారిటీ ఇవ్వనున్నట్లు సమాచారం. క్షేత్ర స్థాయిలో మూడు పార్టీల సమన్వయం గురించి పార్టీ నేతలకు చంద్రబాబు నిర్దేశం చేస్తారని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి ఎంపీ లను సైతం ఆహ్వానిం చటంతో చంద్రబాబు నిర్వహించే ఈ ప్రత్యేక భేటీ.. తీసుకునే నిర్ణయాల పైన పార్టీలోనూ ఆసక్తి కనిపిస్తోంది.

# "KIIT Student's Tragic Death Sparks Investigation and UGC Action"



In the wake of a B. Tech student's tragic demise at KIIT University in Odisha, the atmosphere remains charged with tension. Students have taken to voicing their demands for justice, spurred by the loss of their fellow student. The grief-stricken father of the deceased, reaching out from Kathmandu, underscored the deep-rooted connection between India and Nepal, emphasizing his trust in India's justice system despite his inability to stay in Odisha during the investigation. He expressed, "There is an inseparable bond between India and Nepal since the Ramayana era. I cannot stay in Odisha while the investigation is ongoing. But I believe that India will do justice to my daughter."Amidst the ongoing unrest, the University Grants Commission (UGC) stepped in with a directive for KIIT University on Tuesday. In light of the Nepalese student's suicide, the institution has been tasked with providing a detailed account regarding the alleged misconduct by its private security personnel towards students, along with information on the forced removal of students from hostels. This move by the UGC underscores the gravity of the situation and the need for transparency and accountability from the university's administration.The government's response to this incident has been to establish a three-member high-level committee tasked with investigating the troubling events leading up to and following the student's suicide. In a recent development, this committee has called upon six additional officials from KIIT to participate in the inquiry on the 27th, indicating a thorough investigation process aimed at uncovering the truth behind the allegations of assault and mistreatment of students.

# Arrested In Dubai? BRS Ex MLA Responds!



Earlier in the day today, there were a series of highly interesting and attention, grabbing rumours about BRS's former MLA from Tandoor constituency, Pilot Rohit Reddy. These speculations claimed that Rohit Reddy was arrested by the Dubai police .While the speculations caught on quite well, and there was a new political discourse in Telangana regarding the same Rohit Reddy has now reacted to these media reports, and he had a pretty strong reaction.Rohit Reddy revealed that the speculation about him getting arrested by Dubai Police in Dubai are completely fake and fabricated. In order to prove his point, he released a video from his house in Manikonda Hyderabad as he affirmatively gunned down these speculations.Rohit Reddy revealed that he is very much at the comfort of his house in Hyderabad, and there is no question of him getting arrested in Dubai regarding some unrelated case. He sounded extremely confident about him, not being involved with any such litigation matter involving Dubai police.This video confirmation from the former MLA can come along way in clearing out these speculations that are in circulation in Telangana now.

# "Tragic Drowning Claims Five Lives on Maha Shivratri in Godavari River"



A tragic incident unfolded in the East Godavari district of Andhra Pradesh on Maha Shivratri, resulting in the death of five young individuals who drowned in the Godavari river. The distressing event took place at Tadipudi in Tallapudi mandal, where a group of 11 students, all younger than 20, ventured into the river for an early morning bath, unaware of the water's depth. While six of the group managed to escape the perilous waters, five weren't as fortunate.

Rescue Efforts and Recovery

Following the tragedy, immediate action was taken by local authorities and emergency services. The police, alerted by the locals, arrived promptly at the scene, initiating a rescue operation with the assistance of expert swimmers. The National Disaster Response Force (NDRF) and fire service personnel also contributed to the search and rescue efforts. Subsequently, the bodies of three victims were recovered by the NDRF team.The deceased were identified as P. Durga Prasad, 19, Tirumalashetti Pavan, 17, and P. Sai Krishna, 19.

Efforts continued as the search for the remaining two, G. Akash and Anishetty Pavan, both 19, was underway. The victims, all students from Kovvur, Tallapudi, and Rajamahendravaram, shared the same village as their home.The tragic outing was intended as a Maha Shivratri celebration. The students, enjoying a holiday from their intermediate or degree programs, had planned to visit the river for a refreshing bath before heading to a temple for puja. However, what started as a festive day quickly turned into a somber occasion. The body of Durga Prasad was taken to a government hospital for autopsy, as anxious families of the missing students and local officials gathered at the site.

**Community Reaction and Official Response**

The community was shaken by the loss of young lives. Families of the missing students rushed to the scene, desperate for any news of their loved ones. Senior police and revenue officials were on hand, closely overseeing the search operations. Among those leading the efforts were Deputy Superintendent of Police Deva Kumar and Kovvur Revenue Divisional Officer Rani Susmita, both committed to providing support to the grieving families and ensuring a thorough search was conducted.This incident serves as a harrowing reminder of the unpredictable nature of water bodies and the importance of caution during recreational activities. As the community mourns, the focus remains on supporting the affected families and reinforcing safety measures to prevent such tragedies in the future.In conclusion, the Maha Shivratri celebration was marred by a devastating tragedy that claimed the lives of five young individuals in the Godavari river. The incident has deeply affected the local community and highlighted the need for increased awareness and safety in leisure pursuits. As the search for the missing students continued, the solidarity and quick response of the local authorities and emergency services provided some solace to the affected families.

# Trump Plans 25% Tariff on EU Imports, Escalating Trade Tensions



President Donald Trump has declared his intention to impose a hefty 25% tariff on imports from the European Union, intensifying his trade war strategy. Trump's justification for this significant tax hike is his belief that the EU was established with the aim of undermining the United States. He articulated his stance by saying, "We've come to a decision, I'll be announcing it very soon. We're thinking 25%, it would be on cars and everything. The European Union was formed against America, it was formed to take advantage of America. They've done a great job, now I'm president." This move is poised to escalate tensions between the US and its traditionally allied trading partners in Europe.The disparity in automotive import tariffs between the US and the EU is notable. Currently, the EU imposes a 10% tariff on imported vehicles, which, when coupled with VAT and other taxes, escalates to 17.5%. In stark contrast, the US levies a mere 2.5% on imported cars. This significant difference underpins Trump's decision to level the playing field through increased tariffs.


**EU's Response and the Impact on Global Trade Relations**

The European Union, recognized as the world's largest market, has not taken Trump's announcement lightly. The European Commission has promptly responded, emphasizing the mutual benefits of the US-EU trade relationship and warning of immediate actions against what it perceives as "unjustified barriers to fair and transparent trade." The Commission's statement highlighted, "The EU will immediately react to unjustified barriers to fair and transparent trade. These tariffs challenge legal rules and non-discriminatory policies," indicating a potential for retaliatory measures that could further strain trade relations.This development comes as the latest in a series of Trump's aggressive trade policies, which have previously seen the imposition of additional tariffs on other major US trading partners, including China, Canada, and Mexico. These tariffs are scheduled to take effect on March 4th, signifying a broadening of the trade war that could have wide-ranging consequences for global trade dynamics.

**Broader Implications and Trump's Other Foreign Policy Moves**

In a broader context, Trump's trade policies and foreign relations stances have been marked by a willingness to disrupt the status quo. His refusal to engage on the China-Taiwan issue during a recent inquiry opting instead for a general statement on maintaining good cross-border investment relations with China illustrates his unpredictable approach to international diplomacy.Furthermore, the Trump administration has significantly reduced foreign aid, cancelling 90% of aid contracts previously allocated to other countries. This reduction, alongside ongoing legal disputes involving some of these projects, was disclosed in a court document, showcasing a broader strategy of reevaluating the United States' international commitments and financial contributions.The impact of these tariffs, combined with Trump's other policy moves, will likely reverberate through the global economy. As nations and markets adjust to these changes, the full scope of Trump's trade war, and its implications for international relations and economic stability, will gradually unfold.

# AP Police Cracks Down on Betting App Promotions by Influencers



The Andhra Pradesh Police Department has recently intensified its crackdown on the promotion of betting apps and lottery schemes on social media. Recognizing the alarming trend of influencers endorsing these platforms, authorities have taken decisive steps to mitigate its impact on the public. The arrest of a fisherman named Nani by the Vizag police for promoting betting apps and urging his followers to partake in them is a prime example of the police's commitment to this cause. This action garnered positive reactions across social media platforms, with many lauding the police for their proactive stance against the betting culture.Following the incident in Vizag, the Vijayawada Police Department also sprang into action, issuing a stern public notice. They cautioned social media influencers against the promotion of betting applications, making it clear that such activities would lead to serious legal repercussions, including potential imprisonment. This move underscores the police department's resolve to cleanse the online space of gambling influences that could harm the public, especially the younger demographic.The surge in social media influencers promoting betting apps and lottery programs has become a growing concern. They often showcase their purported earnings from these platforms, enticing their audience to follow suit. Yet, the underlying ramifications of this practice have prompted authorities to step in. The Andhra Pradesh Police Department's stringent actions echo the urgency to combat the proliferation of online betting, which has led to a distressing increase in youth suicides linked to gambling addiction and significant financial losses.It is heartening to see the efforts of the Andhra Pradesh Police Department in confronting the issue of online betting head-on. In a period where the allure of quick money through betting apps is tempting many, the police's initiatives to curb such activities are crucial. Their actions not only aim to prevent the spread of this detrimental betting culture but also to protect individuals from the potential financial and psychological harm associated with gambling addiction. The message from the Andhra Pradesh police is loud and clear: promoting betting apps and lottery schemes on social media will not be tolerated, and those found guilty will face stiff penalties.

# Neelam Shinde's Critical Condition Sparks Nationwide Appeal for Visa Assistance



Neelam Shinde, a 35-year-old Indian student from Satara district in Maharashtra, is in a critical condition following a road accident in the USA on February 14. Since the incident, she has been admitted to an ICU and is currently in a coma. The severity of her injuries has prompted her family to seek emergency visas to be by her side during this challenging time. Lok Sabha MP Supriya Sule has voiced concern over the situation and has made a public appeal for the central government's intervention to facilitate the issuance of emergency visas for Shinde's parents.In response to the dire situation, Supriya Sule took to Twitter to make a heartfelt appeal for urgent visa approval for Neelam Shinde's parents. She urged the Indian government to act swiftly to allow them to travel to the USA. "Student Neelam Shinde has met with an accident in the USA and is hospitalized in a local hospital. Her father, Tanaji Shinde, from Satara, Maharashtra, India, urgently needs to visit his daughter due to a medical emergency. Tanaji Shinde has applied for an urgent visa to the USA…" Sule tweeted, highlighting the urgency of the situation.Neelam Shinde's accident not only left her critically injured but also resulted in severe physical injuries, including broken limbs and head injuries, leading to her coma. This tragic event comes as she was nearing the completion of her four-year stay in the USA for her studies, making the timing particularly poignant for her family and friends. The incident has garnered significant attention, prompting calls for government action to support the Shinde family during this difficult period.Tanaji Shinde, Neelam's father, has been actively seeking an emergency visa since the accident occurred, revealing that the driver responsible for the crash was taken into custody by the police. Despite his efforts, there has been no success in securing a visa as of yet, leaving the family in a state of despair. The lack of progress has led to an outpouring of support from various quarters, including MP Supriya Sule, who has assured the family of her backing.The Indian community's response to Neelam Shinde's plight underscores the critical role of expedited visa processes in emergency situations. The collective call for action serves as a reminder of the need for responsive and compassionate governance, especially in cases involving citizens abroad facing life-threatening conditions. As the Shinde family awaits the granting of emergency visas, the support from MP Supriya Sule and the broader community highlights the importance of solidarity in times of crisis.The situation surrounding Neelam Shinde serves as a stark reminder of the unpredictable nature of life and the significance of having supportive systems in place for citizens abroad. As efforts continue to secure emergency visas for her parents, the community holds onto hope for a positive resolution. The case of Neelam Shinde not only sheds light on the challenges faced by families during medical emergencies but also on the importance of timely governmental intervention to aid its citizens, regardless of where they are in the world.

# Maha Kumbh Mela Wrapped Up! New World Record Is Here




..The super popular and culturally significant Maha Kumbh Mela attracted crores of pilgrims this year, and this also included star celebrities who visited Prayagraj to take the dip in the Ganga river. The Maha Kumbh Mela happens once in 144 years and it coincidentally to align with this year - 2025.In accordance with the sanctity and also the cultural significance enjoyed by the Maha Kumbh Mela, which happened this year, Uttar Pradesh, chief minister Yogi Adityanath put out an interesting tweet.It is officially communicated by the Uttar Pradesh chief minister that a new world record in terms of attendance has been recorded for the Kumbh Mela this year.The 'Maha Yagya' of humanity, the grand festival of faith, unity and equality, Maha Kumbh-2025, Prayagraj, organized under the guidance of the respected Prime Minister Shri @narendramodi ji, is moving towards its culmination today with the holy bath of Mahashivratri.In the Maha Kumbh-2025, starting from 13 January, Paush Purnima, till today 26 February, Mahashivratri, in Prayagraj, in a total of 45 days, more than 66 crore 21 lakh devotees have received the holy benefit of bathing in the holy Triveni. This is unprecedented in world history - unforgettable. It is the result of the holy blessings of revered Akharas, saints, Mahamandaleshwars and religious gurus that this great gathering of harmony is becoming divine and grand and giving the message of unity to the entire world, the chief minister tweeted.According to the statement given by the chief minister himself, 66 crore 21 lakh pilgrims partook in the Maha Kumbh Mela procession this year. This is a new world record in terms of attendance for a cultural event anywhere in the globe ever.

# Shocking! Vijay's Home Targeted with Slippers



Just like how we wake up to our morning alarm, expecting a fresh start, but sometimes get startled by an unexpected power cut, Kollywood star Vijay's home was hit with an unforeseen surprise— a flying slipper! Fans were left fuming when an unknown individual hurled footwear at the actor's residence in Neelankarai, creating quite a stir. The police have taken up the case and begun their investigation. Meanwhile, the incident has sparked speculation, with some suggesting the act was premeditated, while others claim the culprit was mentally unstable.The unexpected event occurred on the same day that Tamilaga Vetri Kalagam (TVK) marked its second anniversary. A grand celebration was held at a resort in Poonjeri village near Mahabalipuram, attended by district secretaries and 2,500 key organizers. Leaders took an oath pledging their commitment to Tamil rights, language preservation, and religious harmony. During the event, Aadava Arjunan made waves by suggesting Vijay should be called 'Thalaiva' instead of 'Thalapathy' and hinted at cracks forming in the DMK alliance.As fans across Tamil Nadu tuned in eagerly to hear their beloved star's political vision, news of the slipper attack spread like wildfire. Security personnel attempted to apprehend the perpetrator, but he managed to flee, leaving behind a flurry of unanswered questions. While the police handle the case, Vijay's supporters have







## మూడు జట్ల మధ్య పోటీ.. సెమీ-ఫైనల్‌కు వచ్చేదెవరో?



ఆఫ్ఘనిస్తాన్ జట్టు బలమైన ఇంగ్లాండ్ టీమ్‌ను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-బీ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ 8 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ ను ఓడించింది. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించింది. మరోవైపు ట్రోఫీలో ఆఫ్ఘన్ జట్టు తొలి విజయాన్ని నమోదు చేసింది. ఆఫ్ఘనిస్తాన్ కు ఇంకా సెమీ ఫైనల్ కు చేరుకునే అవకాశం ఉంది. ఇప్పుడు గ్రూప్-బీలో సెమీ ఫైనల్ కు చేరుకునేందుకు మూడు జట్ల మధ్య పోటీ ఉంది. ఇప్పటికే గ్రూప్ ఏ నుంచి భారత్, న్యూజిలాండ్ లు సెమీస్ కు అర్హత సాధించగా.. గ్రూప్-బీ లో ఇంకా నిర్ణయించబడలేదు.

**మూడు జట్ల మధ్య చిక్కుముడి**

గ్రూప్-బీలో ఆఫ్ఘనిస్తాన్-ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికను పరిశీలిస్తే.. ఇంగ్లాండ్ జట్టు సున్నా పాయింట్లతో అట్టడుగున ఉంది. ఆఫ్ఘనిస్తాన్ 2 మ్యాచ్ లలో ఒక మ్యాచ్ లో విజయం సాధించి పాయింట్ల పట్టికతో మూడో స్థానంలో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నికర రన్ రేట్ -0.990గా ఉంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు ఆఫ్ఘనిస్తాన్ కంటే పైన ఉన్నాయి. దక్షిణాఫ్రికా ప్రస్తుతం 3 పాయింట్లతో గ్రూప్-బీలో అగ్రస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా జట్టు నికర రన్ రేట్ ప్రస్తుతం ం2.140. దక్షిణాఫ్రికా తర్వాత రెండో స్థానంలో ఆస్ట్రేలియా 3 పాయింట్లతో ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా నెట్ రన్ రేట్ ం0.475. కానీ ఈ జట్లలో ఏవీ ఇంకా సెమీ-ఫైనల్ చేరుకోకపోవడం గమనార్హం.

**సెమీ-ఫైనల్స్ సమీకరణాలు ఇవే..**

గ్రూప్-బీలో మిగిలిన మ్యాచ్ ల ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఫిబ్రవరి 28న ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో ఏ జట్టు గెలిస్తే వారు నేరుగా సెమీఫైనల్ కు చేరుతారు. అనంతరం మార్చి 1న గ్రూప్-బీలో చివరి మ్యాచ్ లో ఇంగ్లాండ్ దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. ఒకవేళ ఆఫ్ఘనిస్తాన్ ఆస్ట్రేలియాను ఓడిస్తే.. దక్షిణాఫ్రికా సెమీఫైనల్ కు చేరుకోవాలంటే ఇంగ్లాండ్ తో జరిగే మ్యాచ్ లో కూడా గెలవాలి. మరోవైపు ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్ పై గెలిస్తే.. దక్షిణాఫ్రికా ఆడకుండానే సెమీఫైనల్ కు చేరుకుంటుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌పై అలా చెప్పావేంటి.. గిబ్స్: ఆగమై పోరూ

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ దూకుడు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే ఆడిన రెండు మ్యాచ్‌లల్లో జయభేరి మోగించింది. రెండు మ్యాచ్‌లు- రెండు విజయాలతో నాలుగు పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. గ్రూప్ ఏలో రెండో స్థానంలో నిలిచింది. సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ గ్రూప్‌లో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్.. రేసు నుంచి తప్పుకొన్నాయి.ఈ నెల 20వ తేదీన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది భారత్. ఆరు వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్దేశించిన 228 పరుగులను 46.3 ఓవర్లలో కొట్టిఅవతల పడేసింది. శుభ్‌మన్ గిల్ నూటొక్క పరుగులతో చెలరేగిన గేమ్ అది.ఈ నెల 23వ తేదీన తన మలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌కు చుక్కలు చూపించింది టీమిండియా. ఇక్కడా ఆరు వికెట్ల తేడాతోనే జయకేతనాన్ని ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్దేశించిన 241 పరుగులను 42.3 ఓవర్లలోనే ఊదేసింది. టీమిండియా బ్యాటింగ్ మెషీన్ విరాట్ కోహ్లి సెంచరీతో కదం తొక్కాడీ మ్యాచ్‌లో.ఇక తన తదుపరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టబోతోంది రోహిత్ సేన. ఈ మ్యాచ్ ఈ ఆదివారం జరుగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం దీనికి వేదిక. మధ్యాహ్నం 2:30 గంటలకు గేమ్ మొదలవుతుంది. ఇప్పటికే ఈ రెండు జట్లూ కూడా సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. బంగ్లాదేశ్‌పై గెలిచిన తరువాత గ్రూప్ ఏలో అగ్రస్థానానికి ఎగబాకింది న్యూజిలాండ్.గ్రూప్ ఏలో తొలి రెండు అగ్రజట్ల మధ్య మ్యాచ్ కావడం వల్ల దీనిపై అందరి దృష్టీ నిలిచింది. లీగ్ దశలో భారత్-న్యూజిలాండ్ ఆడబోయే చివరి మ్యాచ్ ఇదే. దీన్నీ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాయి ఈ రెండు జట్లు కూడా. ఈ గేమ్‌తోనే లీగ్ దశ కూడా ముగుస్తుంది. మంగళవారం అంటే మార్చి 4వ తేదీన తొలి సెమీ ఫైనల్ జరుగుతుంది.సెమీ ఫైనల్స్ గండాన్ని దాటుకుంటే ఫైనల్స్‌లో గ్రాండ్‌గా అడుగు పెట్టగలుగుతుంది భారత్. ఇప్పుడున్న ఊపు చూస్తోంటే అది పెద్దగా కష్టం అనిపించట్లేదు. అందుకే- ఈ ట్రోఫీ హాట్ ఫేవరెట్‌గా మారింది టీమిండియా. ఫైనల్స్‌లో అడుగు పెట్టడం లాంఛనప్రాయమే అవుతుందనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి.తాజాగా దక్షిణాఫ్రికా మాజీ డాషింగ్ బ్యాటర్ హెర్షెల్ గిబ్స్ ఇదే విషయాన్ని వెల్లడించాడు. భారత్ బలీయమైన జట్టుగా ఉందని, ఫైనల్స్‌లో అడుగు పెడుతుందనడంలో సందేహాలు అక్కర్లేదని అన్నాడు. ఫైనల్స్‌లో భారత్‌ను ఢీ కొట్టే జట్టు దక్షిణాఫ్రికా అవుతుందని అంచనా వేశాడు గిబ్స్. ఇండియా కార్పొరేట్ టీ20 బాష్ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి భారత్ వచ్చాడు గిబ్స్. న్యూఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సోనూ సూద్‌తో కలిసి హాజరయ్యాడు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌పై తన అంచనాలను వెల్లడించాడు.

## రుక్మిణిని ఆపడం కష్టమే ఇక..!



కన్నడ భామలకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఉంటుంది. ప్రస్తుతం నేషనల్ మొత్తం షేక్ చేస్తున్న రష్మిక మందన్న కూడా కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి టాలీవుడ్ లో పాపులర్ అయ్యాకే పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకుంది. రష్మిక దారిలోనే మరికొంతమంది హీరోయిన్స్ టాలీవుడ్ బాట పడుతున్నారు. అందులో తన క్యూట్ లుక్స్ తో ఆల్రెడీ తెలుగు ఆడియన్స్ మనసులు కాజేసిన రుక్మిణి వసంత్ కూడా ఉంది. కన్నడలో సప్త సాగర దాచె ఎల్లో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమా తెలుగు వెర్షన్ సప్త సాగరాలు దాటితో మెస్మరైజ్ చేసింది.ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా రుక్మిణికి మాత్రం మంచి పాపులారిటీ వచ్చింది. ఐతే అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తుండగా సైలెంట్ గా నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే అది ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఇక లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని టాక్. ఎన్టీఆర్ నీల్ సినిమాకు రుక్మిణి దాదాపు కన్ ఫర్మ్ అన్నట్టే లెక్క.ఐతే అమ్మడు ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనేలా ఉంటుందని చెప్పొచ్చు. రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ చెయిర్ మీదే కన్నేసినట్టు తెలుస్తుంది. తారక్ తో ఛాన్స్ అది కూడా ప్రశాంత్ నీల్ సినిమా కాబట్టి సినిమా ఎలా లేదన్నా అదరగొట్టేస్తుందని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం రుక్మిణి కోసం తెలుగు దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది.ఎన్టీఆర్ సినిమా పూర్తయ్యే దాకా వేరే సినిమా చేసే ఛాన్స్ లేదు. అందుకే రుక్మిణి మరో సినిమా సైన్ చేయలేదని తెలుస్తుంది. ఐతే తారక్ సినిమా పూర్తై రిలీజ్ అయితే మాత్రం రుక్మిణిని ఆపడం ఎవరి వల్లా కాదనిపించేలా క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ యూత్ అంతా అమ్మడి మాయలో పడిపోగా ఎన్టీఆర్ సినిమాతో టాప్ రేంజ్ కి వెళ్లబోతుంది. సో టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చినట్టే అని సౌడ్ చేయాల్సిందే అని చెప్పొచ్చు.

## టాలీవుడ్‌కి మళ్లీ వస్తున్నా..!



తెలుగు ప్రేక్షకులకు కొన్నాళ్ల క్రితం 'అల్లూరి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ కయాదు లోహర్. ఈ అమ్మడు ఆ సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో కయాదు లోహర్‌కి పెద్దగా గుర్తింపు దక్కలేదు. దాంతో టాలీవుడ్‌లో ఈ అమ్మడు ఆ తర్వాత ఆఫర్లు సొంతం చేసుకోలేక పోయింది. ఆ సినిమా తర్వాత కోలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకున్న కయాదు ఇటీవల డ్రాగన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రదీప్ రంగనాథ్ హీరోగా రూపొందిన డ్రాగన్ సినిమా తెలుగులోనూ విడుదల అయింది. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ పేరుతో విడుదలైన డ్రాగన్ సినిమా తెలుగులోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.డ్రాగన్ సినిమాలో కయాదు లోహర్ నటనకు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ అమ్మడు తెలుగులో గతంలో ఒక సినిమా చేసింది అంటే నమ్మశక్యంగా లేదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా ఉన్న ఈ అమ్మడు త్వరలో ఫంకీ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగులో డ్రాగన్ సినిమాకు మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో తెలుగులో ఒక వీడియోను ఈమె షేర్ చేసింది. తెలుగు నేర్చుకుంటున్నట్లు చెప్పడంతో పాటు, తెలుగులో డ్రాగన్ సినిమాకు మంచి స్పందన ఇచ్చినందుకు గాను ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. తెలుగులో క్యూట్‌గా మాట్లాడిన ఈమె వీడియో వైరల్ అవుతోంది.కయాదు లోహర్ తన తెలుగు రీ ఎంట్రీని కన్ఫర్మ్ చేసింది. త్వరలో తెలుగులో మళ్లీ వస్తున్నాను అంటూ అధికారికంగా ప్రకటించింది. అంతే కాకుండా ముందు ముందు మరిన్ని తెలుగు సినిమాలతో వస్తాను అంటూ పేర్కొంది. తెలుగు నేర్చుకుని తెలుగులో నటించేందుకు సిద్ధం అవుతున్న కయాదు లోహర్ తెలుగులో మంచి హీరోయిన్‌గా, స్టార్ డం దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో ఈ అమ్మడు నటించబోతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లూరి సినిమాతో నిరాశ పరచిన కయాదు లోహర్‌కి ఫంకీ సినిమా హిట్ ఇచ్చేనా చూడాలి.విశ్వక్ సేన్ హీరోగా జాతిరత్నాలు దర్శకుడు అనుదీప్ కేవి దర్శకత్వంలో రూపొందుతున్న ఫంకీ సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ సినిమాలో ముద్దుగుమ్మ కయాదు లోహర్ నటిస్తున్న కారణంగా తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో ఈ అమ్మడు ఫంకీ సినిమాతో హిట్ కొడితే మరిన్ని ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. ఈమధ్య కాలంలో ఈమెకు గుడ్ టైం నడుస్తుంది. కనుక ఫంకీ సినిమా సైతం మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.

## మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో బుట్టబొమ్మ




టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన పూజా హెగ్డే గత ఏడాదిలో ఒక్క సినిమాతోనూ ప్రేక్షకుల ముందుకు రాలేక పోయింది. 2023లోనూ ఈమె నటించిన కిసీ కా భాయ్ కిసీ కి జాన్ సినిమా మాత్రమే విడుదల అయింది. సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. దాంతో తెలుగు, హిందీ సినిమాల్లో ఇక పూజా హెగ్డేకు ఆఫర్లు దక్కడం కష్టమే అనే అభిప్రాయం వ్యక్తం అయింది. అలాంటి సమయంలో వరుసగా నాలుగు అయిదు సినిమాల్లో పూజా హెగ్డే ఆఫర్ దక్కించుకుంది. ఇటీవలే దేవా సినిమాతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ బాలీవుడ్ మూవీ హిట్ అయితే పూజా హెగ్డే ఫేట్ మారేది. కానీ మరోసారి ఆమెకు నిరాశే మిగిలింది.బాలీవుడ్‌లో దేవా నిరాశ పరచినా ప్రస్తుతం ఆమె చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. ముఖ్యంగా సూర్య హీరోగా నటిస్తున్న రెట్రో సినిమా, విజయ్ చివరి సినిమా జన నాయగన్ సినిమాలోనూ ఈమె నటిస్తుంది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే కోలీవుడ్‌లో రాబోయే మూడు నాలుగు సంవత్సరాలు వరుసగా సినిమా ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు, సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమిళ్‌లో కాంచన 4, హై జవానీ తో ఇష్క్ హెూనా హై అనే హిందీ సినిమాలోనూ ఈ అమ్మడు నటిస్తూ ఉండగా సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది.కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కూలీ' సినిమాలో పూజా హెగ్డే ప్రత్యేక పాటలో కనిపించబోతుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది. పూజా హెగ్డే ప్రస్తుతం కూలీ సెట్స్‌లో ఉన్నట్లు ఎక్స్ ద్వారా అధికారికంగా పేర్కొన్నారు. సినిమాలో పాటకే ఈ అమ్మడు పరిమితం కానుందా లేదంటే ముఖ్య పాత్రలోనూ ఈమె కనిపించనుందా అనేది మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో పూజా హెగ్డేకు ఇలా పెద్ద సినిమాల ఆఫర్లు ఆవడం కచ్చితంగా మంచి పరిణామం అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పదేళ్ల క్రితం టాలీవుడ్‌లో ముకుంద, ఒకలైలా కోసం సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు నిరాశ పరిచిన ఆ తర్వాత నటించిన డీజే సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ముఖ్యంగా ఈ అమ్మడు నటించిన మూడు నాలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకోవడంతో స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. కానీ కొన్ని కారణాల వల్ల తక్కువ సమయంకే టాలీవుడ్‌లో ఫేడ్ ఔట్ అయింది. తెలుగులో ఈమె చివరగా రాధేశ్యామ్, ఆచార్య సినిమాలో నటించింది. ఆ సినిమా నిరాశ పరచడం తో ఆఫర్లు పూర్తిగా కనుమరుగు అయ్యాయి అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM